విశాలాంధ్ర నంద్యాల
www.visalaandhra.com
కర్నూలు, సోమవారం 23, జూన్ 2025

(ఫైల్ ఫోటో)

ఉపాధిలో భారీ దోపిడీ..!

- ▶▶వీడియోతో బట్టబయలైన ఉపాధి ఉద్యోగుల అవినీతి
- ▶▶అక్రమాలపై విస్తుపోతున్న ప్రజలు
- ▶▶మస్టర్ల మాయాజాలంపై వెల్లువెత్తుతున్న ఆరోపణలు

విశాలాంధ్ర– కొలిమిగుండ్ల : గ్రామీణ ప్రజల వలసలను అరికట్టి ఉన్న ఊర్లోనే ఉపాధి కల్పించలని ఎంతో మంచి ఉద్దేశంతో మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్నాయి. అడిగిన వెంటనే పని కల్పించేలా బాధ్యత తీసుకోవాల్సిన ఉపాధి ఉద్యోగులు పక్కదారి పడుతున్నట్లు ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. క్షేత్రస్థాయిలో ఉండే మేటిలు, ఫీల్డ్ అసిస్టెంట్లతో కలిసి ప్రజాధనాన్ని ఎలా లూటీ చేయాలా అని కొందరు ఉపాధి ఉద్యోగులు చర్చించుకోవడం మండలంలో హల్ చల్ చేస్తున్నది. అవినీతి అక్రమాలకు ఎలా పాల్పడాలో ఉద్యోగులే ఇలా శిక్షణ ఇస్తారా అని ప్రజలే ఆశ్చర్యపోతున్నారు. నాలుగు రోజుల కిందట మండలంలోని ఓ గ్రామంలో ఓ ఫీల్డ్ అసిస్టెంట్ ఇచ్చిన మద్యం విందులో పని వేళల్లో ఉపాధి ఉద్యోగులు పాల్గొన్న వీడియో సోషల్ మీడియాలో చక్కర్లు కొడుతున్నది. మద్యం నిషాలో ఫీల్డ్ అసిస్టెంట్లు, ఉపాధి ఉద్యోగులు తాము చేస్తున్న నిర్వాహకాలపై నిజాలను కక్కేసారు. ఉపాధి పనులకు రాకున్నా మస్టర్లలో ఎలాహాజరు వేసి దోచుకోవాలో చర్చించారు. పొరపాటున తాము చేస్తున్న అవినీతి అక్రమాలు బయటికి వస్తే ఎలా వాటి నుండి బయటపడాలో కూడా చెప్పారు. అందులో విచారణకు వచ్చేది ఇక్కడ ఉన్న ఉద్యోగులే అని విచారణ సాగుతుంది కానీ ఎప్పటికీ పరిష్కారం కాదని తామే అండగా ఉంటాం అంటూ అభయం చెప్పారు. వీడియోలో సంభాషలను బట్టి మండల వ్యాప్తంగా పెద్ద ఎత్తున మస్టర్ల మాటున భారీ దోపిడీ జరిగినట్లు ప్రజలు చర్చించుకుంటున్నారు. మండలంలోని ఆయా గ్రామాలలో ఉపాధి పనికి రాకున్నా చాలా మంది మేటిలు, ఫీల్డ్ అసిస్టెంట్లు ఉపాధి ఉద్యోగులతో కుమ్మక్కై ఉపాధి పనికి హాజరవేసినట్లు ఇందులో భారీ అవినీతి జరిగి నట్లు ఆయా గ్రామాల ప్రజల ఆరోపిస్తు న్నారు. కొందరు బెంగుళూరు, హైదరాబాద్‌లతో పాటు మండలంలోని రాంకో, అల్ట్రాటెక్ సిమెంట్ ఫ్యాక్టరీలో ఉద్యోగాలు చేస్తున్న వారి పేర్లతో హాజరు వేసి అవినీతి చేసినట్లు తెలుస్తున్నది. మస్టర్లలో ఒక కుటుంబంలో ఒకరు ఉపాధి పనికి వెళితే ఆ కుటుంబంలో ముగ్గురు నలుగురు హాజరు పడినట్లు ఆరోప ణలు వెలువెత్తుతున్నాయి. మండల వ్యాప్తంగా ఇప్పుడు జరిగిన ఉపాధి పనులకు 50శాతం మంది మాత్రమే ఉపాధి పనికి వెళ్తే 100శాతం హాజరు చూపిస్తున్నట్లు ఆరోపణలు వస్తున్నాయి. ఇందులో చాలా మంది కుమ్మకు కావడంతో పని ప్రదేశానికి వెళ్ళని వారికి కూడా బ్యాంక్ అకౌంట్లో ఉపాధి వేతనాలు పడుతున్నయని చెబుతున్నారు. నిజాయితీగా ఉపాధి పనికి వెళ్లిన కూలీలకు, పనికి వెళ్ళని వారి బారం కూడా పడుతున్నదని, అదనంగా పనిచేస్తున్నట్లు ఆరోపణలు వెలువెత్తుతు న్నాయి. వీడియో ద్వారా ఉపాధి పనులలో చోటు చేసుకున్న అవినీతి అక్రమాలు బట్టబయలు కావడంతో ఉన్నత అధికారులు ఏవిధమైన చర్యలు తీసుకుంటారోనని మండల ప్రజలు ఎదురుచూస్తున్నారు.

ఉపాధి అధికారులను సస్పెండ్ చేయాలి

విశాలాంధ్ర - డోన్ : ఉపాధి కూలీల కడుపులు కొట్టి విందులు చేసుకుంటున్నా కొలిమిగుండ్ల గ్రామీణ ఉపాధి హామీ కార్యాలయ ఉద్యోగస్తులను సస్పెండ్ చేయాలని ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం డిమాండ్ చేశారు. నంద్యాల జిల్లా కొలిమిగుండ్ల మండలంలోని గ్రామీణ ఉపాధి కార్యాలయంలోని పనిచేసే ఉద్యోగులు విధుల సమయంలో విందుల పేరుతో తప్ప... తాగి చిందులు వేయడము దుర్మార్గమని ఇలాంటి వారిని ప్రభుత్వ ఉన్నత అధికారులు జరిగిన సంఘటనపై సమగ్ర విచారణ జరిపించి అందుకు బాధ్యులైన ఉద్యోగులను సస్పెండ్ చేయాలని ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం వ్యాకస జిల్లా అధ్యక్షుడు కె.రాధాకృష్ణ,జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్.బాబా ఫక్రుద్దీన్, జిల్లా ఆర్గనైజింగ్ కార్యదర్శి వి. నారాయణ ఆదివారం డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నంద్యాల జిల్లాలో గ్రామీణ ఉపాధి హామీ పథకంలో అవినీతి అక్రమాలు అంతు లేకుండా పెరిగిపోయాయని, అందుకు ఉదాహరణ కొలిమిగుండ్ల మండలంలోని గ్రామీణ ఉపాధి హామీ పథకంలో పనిచేస్తున్న ఉద్యోగులు ఫీల్డ్ అసిస్టెంట్ ఇచ్చిన విందుకు వారు విధులు చేయాల్సిన సమయంలోనే మద్యం సేవించి చిందులు వేయడం ఆ దుశ్యాలు సోషల్ మీడియాలో వీడియో హల్చల్ చేయడము ఏమిటనని ప్రశ్నించారు. అధికారులు తమను ఏమి చేయలేరని లెక్కలేని తనంతో ఉపాధి కూలీలకు కడుపు కొట్టే రీతిలో జేసిబి పనులు చేపించి ఉపాధి కూలీలతో పనులు చేపించినట్టు లెక్కలు చూపి వచ్చిన డబ్బుతో ఇలా మద్యం సేవించడం పై అధికారులు కూడా ఏమి పట్టించుకోక పోవడముతో... ఇలాంటి సంఘటనలు జరుగుతున్నాయన్నారు.వెంటనపై స్థాయి అధికారులు జరిగిన సంఘటనపై విచారణ జరిపించి అందుకు బాధ్యులైన ఉద్యోగులను సస్పెండ్ చేయాలని లేని పక్షంలో ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో కొలిమిగుండ్ల కార్యాలయం ఎదుట పెద్ద ఎత్తున ఆందోళన నిర్మిస్తామని అధికారులను హెచ్చరించారు.

ప్రమాదంలో ఇద్దరికి తీవ్ర గాయాలు

విశాలాంధ్ర - చాగలమర్రి : మండలంలోని గొడిగనూరు గ్రామ సమీపంలోని కొండయ్య బావి వద్ద దిచక్రవాహనంపై వెలుతున్న వారికి వెనుకవైపు నుంచి వచ్చి కారు ఢీకొట్టడంతో ఇద్దరికి తీవ్ర గాయాలయ్యాయి. ఈఘటన ఆదివారం మద్యాహ్నం చోటు చేసుకుంది. మండంలోని డి పనిపెంటకు చెందిన వెంకటేశ్వర్లు, గొడిగనూరు గ్రామానికి చెందిన సుదర్శన్లు ఇద్దరు వరుసకు బావాబామర్థులు. ఇద్దరు ద్విచక్రవాహనంలో దాగలమర్రి పట్టణానికి వచ్చి పనులు ముగించుకుని తిరిగి స్వగ్రామానికి బయల్దేరారు. గొడిగనూరు సమీపంలోని కొండయ్యబావి వద్దకు చేరుకోగానే అదే మార్గంలో బ్రహంగారి మఠం నుంచి ఆహోబిళం వెలుతున్న టీజీ 32 6061 నంబరుగల కారు వెనుకవైపు ఢీకొంది. దీంతో ద్విచక్రవాహనంలో ఇద్దరికి తీవ్రంగా గాయాలయ్యాయి. వెంటనే స్థానికి పట్టణంలోని కేరళ ఆసుపత్రికి తరలించి చికిత్సలు అందించారు. తీవ్రంగా గాయపడ్డ ఇరువురుని మెరుగైన చికిత్సకై నంద్యాల వైద్యశాలకు తరలించారు. విషయం తెలుసుకున్న పోలీసులు విచారణ చేపట్టారు.

నాటు సారా జోలికి వెళ్ళకండి

విశాలాంధ్ర - కొలిమిగుండ్ల : నాటు సారా, బెట్టింగ్,జూదం తదితర అసాంఘిక కార్యకలాపాలకు ప్రజలు దూరంగా ఉండాలని సిఐ రమేష్ బాబు తెలిపారు. ఆదివారం మండలంలోని మీర్జాపురం గ్రామంలో ఆయన ఆధ్వర్యంలో ఎస్సై గోపాల్, పోలీసులు కార్డెన్ సెర్చ్ నిర్వహిం చారు. గ్రామంలో అనుమానితుల ఇండ్లు,కలాలతోపాటు, నాటుసారా అంగళ్ళు, బెల్ట్ షాపులు నిర్వాకుల ఇండ్లను తనిఖీ చేశారు. అనంతరం రామాలయం వద్ద నాటుసారా, బెట్టింగ్స్,ఆన్లైన్ గేమ్స్, పేకాట తదితర అసాంఘిక కార్యకలాపాలపై ఆయన అవగాహన కల్పించారు. మద్యపా ననికి దూరంగా ఉండాలని, వాటి వ్యసనానికి గురైతే శారీరక మానసిక ఆరోగ్యాలతో పాటు కుటుంబం ఆర్థిక కష్టాలకు గురైతుందని తెలిపారు. గ్రామాలలో నాటుసార విక్రయించిన,బెల్ట్ షాపులు నిర్వహించిన కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. అసాంఘిక కార్యకలాపాలకు దూరం గా ఉండి పిల్లలను బాగా చదివించుకుని అభివృద్ధి చెంది ప్రశాంతంగా జీవనం సాగించాలని కోరారు. ఎలాంటి సమస్యలు ఉన్న ఘర్షణలకు దిగకుండా పోలీసుల దృష్టికి తీసుకురావాలని, శాంతిభద్రతలకు ప్రతి ఒక్కరు సహకరించాలని తెలిపారు. అవగాహన సదస్సులో ఏఎస్ఐ నాయక్, గ్రామస్తులు రామ్మూర్తి, దస్తగిరి, శ్రీరామ్, హుస్సేన్, తదితరులు పాల్గొన్నారు.

అహోబిలంలో కార్డన్ సెర్చ్ ఆపరేషన్

విశాలాంధ్ర - ఆళ్లగడ్డ : నంద్యాల జిల్లా ఎస్పీ అధి రాజ్ సింగ్ రానా ఆదేశాల మేరకు డీఎస్పీ ప్రమోద్ కుమార్ పర్యవేక్షణలో ఆళ్లగడ్డ రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలోని అహోబిలం గ్రామంలో కార్డన్ అండ్ సెర్చ్ ఆపరేషన్‌ను ఆదివారం నిర్వహించారు. ఆళ్లగడ్డ రూరల్ సీఐ మురళీధరురెడ్డి, శిరివెళ్ల సీఐ దస్తగిరి బాబుతో పాటు చాగలమర్రి, దోర్నిపాడు, శిరివెళ్ల పోలీస్ స్టేషన్లకు చెందిన సబ్ఇన్స్పెక్టర్లు సమన్వయంతో ఈ కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ తనిఖీల్లో సరైన పత్రాలు లేని 5మోటార్ సైకిళ్లు మరియు ఇద్దరు వ్యక్తుల వద్ద నుండి 10లీటర్ల సారా సీజ్ చేశారు. అహోబిలం గ్రామంలోని రౌడీషీటర్లు, అనుమానితుల నివాసాల్లో పూర్తిస్థాయి తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా డిఎస్పి ప్రమోద్ కుమార్ మాట్లాడుతూ ఈ ఆపరేషన్ ప్రజల భద్రతను బలోపేతం చేయడం, చట్టవ్యతిరేక కార్యకలాపాలను అరికట్టడం, శాంతి భద్రతల పరిస్థితిని మెరుగుపరచడం లక్ష్యంగా నిర్వహించా మన్నారు. అహోబిలం ప్రముఖ పుణ్యక్షేత్రమని అలాంటి క్షేత్రంలో ఎవరైనా చట్టవ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే ఉపేక్షించమన్నారు.

షికారి పేటలో నాటు సారా స్వాధీనం

విశాలాంధ్ర - నందికొట్కూరు : జిల్లా ఎస్పీ ఆదిరాజ్ సింగ్ రానా ఆదేశాల మేరకు ఎస్‌డిపిఓ రామాంజి నాయక్ ఆధ్వర్యంలో ఆదివారం నందికొట్కూరు సిఐ ప్రవీణ్ కుమార్ రెడ్డి, సిబ్బంది క్యూ ఆర్ టి సిబ్బంది సహాయం తో పట్టణంలోని శిఖరిపేటలో కార్డెన్ సెర్చ్ ఆపరేషన్ చేసి విస్తృతంగా దాడులు కొనసాగించి శిఖరి అవర్ సింగ్ తండ్రి తన్సింగ్ ఇంటి బయట 50 లీటర్ నాటు సారాయి స్వాధీనం చేసుకొని 200 లీటర్లు వూటను ధ్వంసం చేసి తయారీ సామాగ్రిని స్వాధీనంలోకి తీసుకోని అతనిని అరెస్టు చేసి అదుపులోకి తీసుకోవడం జరిగిందని సిఐ ప్రవీణ్ కుమార్ రెడ్డి తెలిపారు.

నిఘా వ్యవస్థలో నూతన టెక్నాలజీ

విశాలాంధ్ర - శిరివెళ్ల : మండల పరిధిలోని 40వ జాతీయ రహదారిపై సర్కిల్ ఇన్స్పెక్టర్ దస్తగిరి బాబు, ఎస్సై చిన్న పీరయ్య యాదవ్ లు ముమ్మరంగా వాహన తనిఖీలను నిర్వహించారు. డిఐజి, నంద్యాల జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు పలు వాహనాలను తనిఖీలు చేశారు. వాహనాలు నడిపే ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా రహదారి నియమాలు పాటించాలని సురక్షిత ప్రయాణం చేసి సకాలంలో గమ్యం చేరుకోవాలని వాహన దారులకు రహదారి నియమాల గురించి అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా సిఐ దస్తగిరి బాబు, ఎస్సై చిన్న పేరయ్య యాదవ్ మాట్లాడుతూ ద్విచక్ర వాహనం నడిపే ప్రతి ఒక్కరూ హెల్మెట్ ధరించాలని, వాహనాల నడిపే ప్రతి ఒక్కరూ లైసెన్స్ వాహనాల యొక్క ధ్రువీకరణ పత్రాలు కలిగి ఉండాలని తెలిపారు. మద్యం సేవించి వాహనాలు నడిపితే భారీ జరిమానాలతో పాటు జైలు శిక్షలు సైతం అనుభవించాల్సి వస్తుందని మద్యం తాగి డ్రైవింగ్ చేయడం వల్ల రహదారి ప్రమాదాలు సైతం అధికంగా జరుగుతున్నాయని ప్రయాణికులకు వాహన డ్రైవర్లకు సూచించారు. రానున్న అతి కొద్ది రోజుల్లో డ్రోన్ కెమెరాలతో నిఘా వ్యవస్థను పటిష్ఠ పరిచి కొన్ని ప్రాంతాల్లో డ్రోన్ కెమెరాలు రంగంలోకి దిగాయని తెలిపారు. బహిరంగ ప్రదేశాలలో హైవే సర్వీస్ రోడ్ల వెంట డ్రోన్ కెమెరాలు వెంటాడుతున్నట్టు స్పష్టం చేశారు. పోలీస్ శాఖలో నూతన సాంకేతిక టెక్నాలజీ రావడం వల్ల రానున్న రోజుల్లో నేరాలకు పాల్పడేవారు. చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు కారణం అయ్యే వారు క్షనాల్లో దొరికిపోతారని అన్నారు. తనిఖీలో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

పోరాటం విజయవంతం

విశాలాంధ్ర - నంద్యాల : మండలంలోని సిమెంట్ నగర్ గ్రామంలోని పాణ్యం సిమెంట్స్ ఫ్యాక్టరీ కార్మికుల సమస్యలపై ఉద్యమానికి బాసటగా నిలిచి,ప్రత్యక్ష ఆందోళనలో సీపీఐ మండల సమితి నాయకత్వం పాల్గొన్నారు. పాణ్యం సిమెంట్స్ ఫ్యాక్టరీ యాజమాన్యంతో కార్మికుల చర్చలు సఫలం కావడంతో సుమారు 19రోజుల ఉద్యమం విజయవంతం అయింది. ఈ సందర్భంగా సిమెంట్ నగర్ ఫ్యాక్టరీ కార్మికులు మోజస్, రామసుబ్బయ్య, అక్తర్, రంగన్న, వాసు, రామాంజనేయులు, శ్రీనివాసులు, నాయుడులు ఆదివారం బేతంచర్ల పట్టణంలోని సీపీఐ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి భవిష్యత్తులో కూడా సీపీఐ పార్టీగా కార్మికులకు అండగా ఉండాలని కోరారు.కార్మికుల ఉద్యమం విజయవంతం కావడంతో సీపీఐ మండల కార్యదర్శి భార్గవ్, ఏఐఎస్ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు ఉదయ్, ఏఐఎస్ఎఫ్, ఏఐవైఎఫ్, మండల కార్యదర్శులు ప్రదీప్, మధు, నాయకులు సాయి, కార్తీక్ లు ముందుగా కార్మికులకు ఉద్యమ శుభాకాంక్షలు తెలియజేస్తూ భవిష్యత్తులో కూడా కార్మికులకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటూ నిరంతరం కార్మికులకు అండగా ఉంటామని స్థానిక యువతకు 80శాతం ఉద్యోగ ఉపాధి అవకాశాల ఇచ్చే వరకు స్థానిక నిరుద్యోగ యువతతో పోరాటం సాగిస్తామని తెలిపారు.

సమస్యలపై పోరాటం : సీపీఐ

విశాలాంధ్ర - జూపాడుబంగ్లా : నిత్యం ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై పోరాటం కొనసాగిస్తూ ప్రజా పోరాటాల వేదికగా సీపీఐ కొనసాగుతుందని సీపీఐ జిల్లా కార్యదర్శి ఎన్.రంగనాయుడు జిల్లా నాయకులు ఎం.రమేష్ బాబులు అన్నారు. శనివారం సీపీఐ సిద్దేశ్వరం గ్రామ శాఖ మహాసభ నరసింహ అధ్యక్షతన జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సీపీఐ జిల్లా కార్యదర్శి ఎన్.రంగనాయుడు ప్రజానాట్యమండలి జిల్లా కార్యదర్శి శివయ్య,జిల్లా నాయకులు రమేష్ బాబు హాజరై గ్రామంలో జెండా ఆవిష్కరణ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నియోజకవర్గంలో నిత్యం ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై పేదలకు ఇల్లా స్థలాలు, ఇల్లు రేషన్ కార్డు, పెన్షన్ కాకుండా కూడు గూడు విద్య వైద్యం అందించాలనే నినాదంతో భవిష్యత్ పోరాటాలకు సిపిఐ సిద్ధపడుతుందన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో అనేక సమస్యలతో ఇబ్బందులకు గురి అవుతున్నారనీ ఉండడానికి ఇల్లు లేక అద్దె ఇళ్లలో ఉంటూ బాడుగలు కట్టలేక బాధపడుతూ ఉన్నారన్నారు. తక్షణమే చాబోలు సిద్దేశ్వరం గ్రామ ప్రజలకు ఇళ్ల స్థలాలు జూపాడు బంగాలో కేటాయించాలన్నారు. సిద్దేశ్వరం, భాస్కరపురం, లింగాపురం గ్రామాల మెట్ట ప్రాంతాలకు కృష్ణ నది జిల్లాలు అందించాలన్నారు. సొంత ఇల్లు ఉన్నవారు ఒక్కొక్క ఇంట్లో రెండు మూడు కుటుంబాలు నివసిస్తూ కాలం వెళ్ళబుచుకుంటూ జీవిస్తున్నారు. సీదేశ్వరం గ్రామ ప్రజలకు సిసి రోడ్లు తక్షణమే వేయాలన్నారు. ఉన్న గ్రామ సమస్యల పరిష్కారం కోసం సిపిఐ ముందుండి పోరాడుతుందని వారన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల నాయకులు రాజు,సోమన్న,దేవదానం, శ్రీనివాసులు, బాల యేసు తదితరులు పాల్గొన్నారు.

వెలుగోడు పట్టణంలో దారుణం

ఆరేళ్ల బాలికపై అత్యాచారం

విశాలాంధ్ర - వెలుగోడు : వెలుగోడు పట్టణంనకు చెందిన ఆరేళ్ళ బాలికపై అదే గ్రామానికి చెందిన 15 ఏళ్ల మైనర్ బాలుడు అత్యాచారం చేసిన సంఘటన జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం బాలికకు తీవ్రమైన కడుపునొప్పి రావడంతో ఆసుపత్రికి తీసుకెళ్లారు. వైద్యులకు అత్యాచార ఘటన విషయాన్ని బాలిక తెలిపింది. తల్లిదండ్రుల ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు. ఆత్మకూరు డీఎస్పీ రామాంజినాయక్, ఆత్మకూరు రూరల్ సిఐ సురేష్ కుమార్ రెడ్డి బాధితులను విచారించి పోక్సో చట్టం కింద కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సిఐ తెలిపారు.

నందమూరి నగర్ సీపీఐ కమిటీ ఎన్నిక

విశాలాంధ్ర - నంద్యాల అర్బన్: సీపీఐ పట్టణ సమితి శాఖా మహాసభలలో భాగంగా ఆదివారం నందమూరి నగర్ శాఖ మహా సభ హుస్సేన్నా అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశనికి సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి ఎస్.బాబా ఫక్రుద్దీన్, సీపీఐ పట్టణ కార్యదర్శి కె.ప్రసాద్, ఏఐటీయుసి పట్టణ కార్యదర్శి డి.శ్రీనివాసులు, మహిళా సమాఖ్య పట్టణ కన్వీనర్ సుశీలమ్మ హాజరయ్యారు. నందమూరి నగర్ శాఖ నూతన కమిటీని 11మందితో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. శాఖ కార్యదర్శిగా ఎస్ హుస్సేన్నా, సహాయ కార్యదర్శులుగా ఓబులేసు నాయక్‌ను ఎన్నుకున్నట్లు నాయకులు ప్రకటించారు.

ఆధ్యాత్మిక చింతనతో మనశ్శాంతి : మాజీ సర్పంచ్

విశాలాంధ్ర - బనగానపల్లె : ప్రతిఒక్కరూ ఆధ్యాత్మిక చింతన అలవర్చుకోవడం ద్వారా మనశ్శాంతి చేకూరుతుందని బనగానపల్లె పట్టణ మాజీ సర్పంచ్ బిసి రాజారెడ్డి అన్నారు. బనగానపల్లె పట్టణం రవ్వలకొండలో వెలసిన శ్రీ పూదోట లింగావదూత స్వామి ఆరాధన మహోత్సవాలు ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ ఆరాధన మహోత్సవాలకు బిసి రాజారెడ్డి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ముందుగా బిసి రాజారెడ్డి పూదోట లింగావదూత స్వామి వార్లను దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించి భక్తులకు స్వయంగా వడ్డించారు. ఈ సందర్భంగా బీసీ రాజారెడ్డి మాట్లాడుతూ మానవసేవే మాధవ సేవ అని, ప్రతి ఒక్కరూ వీలైనంతవరకు సేవా కార్యక్రమాల్లో పాల్గొనాలని పిలుపునిచ్చారు. ప్రతియేటా పూదోట లింగావధూత స్వామి క్షేత్రంలో ఆరాధన మహోత్సవాలు నిర్వహిస్తున్న ఆలయ కమిటీ సభ్యులను ప్రత్యేకంగా అభినందించారు. భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి

విశాలాంధ్ర-పాణ్యం : టిప్పర్ బైక్‌ను ఢీకొనడంలో వ్యక్తి మృతి చెందడం జరిగిందని ఎస్ఐ నరేంద్ర కుమార్ రెడ్డి తెలిపారు. ఎస్సై మాట్లాడుతూ మండల కేంద్రంలో ఆదివారం మార్కెట్ యార్డ్ సమీపంలో గల ఫ్లైఓవర్‌పై నంద్యాల నుండి కర్నూలు వైపు వెళ్తున్న టిప్పర్ బైక్‌ను ఢీకొనడంతో తలకు రక్తస్రావం జరిగి పాణ్యం గ్రామానికి చెందిన నల్లబోతుల రాంభూపాల్ (40)అనే వ్యక్తి మృతి చెందడం జరిగిందన్నారు. మృతుడు రాంభూపాల్ డోజర్ నడుపుకుంటూ జీవనం సాగించేవాడు. మృతుని భార్య రాజేశ్వరి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామన్నారు. మృతదేహాన్ని పంచనామా నిమిత్తం నంద్యాల ప్రభుత్వ ఆసుపత్రికి తరలించామన్నారు. మృతునికి ఇద్దరు కుమార్తెలు కలరు

మరిన్ని వార్తలు E-PAPERలో

డాక్టర్ రవికృష్ణ సేవలు వెలకట్టలేనివి

విశాలాంధ్ర బ్యూరో - నంద్యాల : నంద్యాలకు డాక్టర్ రవికృష్ణ సేవలు వెల కట్ట లేనివని లయన్స్ క్లబ్ ప్రతినిధులు పేర్కొన్నారు. ఆదివారం స్థానిక మధుమణి సమావేశ భవనంలో నంద్యాల లయన్స్ క్లబ్ వార్షిక సర్వసభ్య సమావేశంలో డాక్టర్ రవికృష్ణకు సభ్యులు ఆత్మీయ అభినందన సత్కారం చేశారు. నంద్యాల లయన్స్ క్లబ్ అధ్యక్షులు నిజాముద్దీన్ అధ్యక్షతన జరిగిన ఈ అభినందన కార్యక్రమంలో డాక్టర్ రవికృష్ణ గత మూడు దశాబ్దాలుగా చేస్తున్న వివిధ సామాజిక, సాంస్కృతిక, క్రీడా సేవలను అభినందిస్తూ, ఇటీవల ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ ప్రతిష్టాత్మక రాష్ట్రస్థాయి కందుకూరి రంగస్థల పురస్కారం, ఐఎంఏ జాతీయ సేవా పురస్కారం అందుకున్న సందర్భంగా నంద్యాల లయన్స్ క్లబ్ సభ్యులు గజమాల, తలపాగా, శాలువలు,జ్ఞాపికలు అందించి ఘన సత్కారం చేశారు. ఈ సందర్భంగా సీనియర్ లయన్స్ క్లబ్ సభ్యులు డాక్టర్ సహదేవుడు, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర లయన్స్ క్లబ్ సంస్థల మాజీ చైర్మన్, రాష్ట్ర టీడీపీ కార్యదర్శి ఏవీఆర్ ప్రసాద్, నంద్యాల జిల్లా ఆర్యవైశ్య సంఘం మాజీ అధ్యక్షులు భవనాసి నాగ మహేష్, కళారాధన ఉపాధ్యక్షులు శ్రీకాంత్, కసెట్టి చంద్రశేఖర్, కార్యనిర్వాహక కార్యదర్శి రవి ప్రకాష్,లయన్స్ క్లబ్ జోన్ చైర్మన్ సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ డాక్టర్ రవికృష్ణ గత 30 సంవత్సరాలుగా వైద్యునిగా విశిష్ట సేవలు అందించడమే కాకుండా కళారాధన ద్వారా కళా సాంస్కృతిక సేవలు, లయన్స్ క్లబ్ ద్వారా సామాజిక సేవలు, నంద్యాల దివ్యాంగుల సంక్షేమ సంఘం ద్వారా దివ్యాంగుల సేవా కార్యక్రమాలు, ఐఎంఏ ద్వారా వైద్య శిబిరాలు, పలు క్రీడా సంఘాల ద్వారా జాతీయ, రాష్ట్ర, జిల్లా స్థాయి క్రీడా కార్యక్రమాలు నిర్వహిస్తూ నంద్యాలకు,నంద్యాల ప్రజలకు చేసిన సేవలు వెలకట్ట లేనివన్నారు. డాక్టర్ రవికృష్ణ మాట్లాడుతూ తన కళారంగ, సామాజిక సేవలు, క్రీడా కార్యక్రమాలు, దివ్యాంగుల సేవలను నిరంతరం కొనసాగిస్తానని ప్రకటించారు. ఆంధ్రప్రదేశ్ గురు రాజా స్కూల్ డైరెక్టర్ షావలిరెడ్డి, బవిరీసెట్టి శ్రీకాంత్, కసెట్టి చంద్రశేఖర్, కసెట్టి వేణు మాధవ్, రవి ప్రకాష్, ఆంజనేయులు గుప్తా, బైసాని రమేష్, కూర ప్రసాద్, పోసిన సుబ్బారావు, రావుస్ జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ సుంకయ్య, శ్రీరామ డిజిటల్స్ చంద్రమోహన్, బాబురావు, ఇమ్మడి రామకృష్ణుడు, రాహుల్ గ్రాఫిక్స్ చంద్రమౌళీశ్వర రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

దివ్యాంగుడుకి చేయూత : ఫిరోజ్

విశాలాంధ్ర బ్యూరో - నంద్యాల : నంద్యాల నియోజకవర్గంలోని మిట్నాల గ్రామానికి చెందిన వేమూరి భాస్కర రావు షుగర్ తీవ్రత కారణంగా ఒక కాలిని తొలగించాల్సి వచ్చింది. ఆర్థికంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్న ఆయనకు, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర న్యాయ, మైనారిటీ సంక్షేమ మంత్రి ఎన్ఎండి ఫరూక్ చొరవతో ముఖ్యమంత్రి సహాయనిధి నుంచి 71,352 చెక్కును మంజూరు చేయించారు. ఈ చెక్కును టీడీపీ నంద్యాల జిల్లా ప్రధాన కార్యదర్శి ఫిరోజ్ ఆదివారం అందజేశారు. వికలాంగ పింఛన్ మంజూరు, అవసరమైన సహాయక పరికరాల పంపిణీపై హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా భాస్కర రావు, వారి సతీమణి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, మంత్రి ఫరూక్, ఫిరోజ్‌లకు కృతజ్ఞతలు తెలిపారు.

యోగా వల్ల పరిపూర్ణ ఆరోగ్యం

విశాలాంధ్ర - ఆళ్లగడ్డ : యోగా వల్ల పరిపూర్ణ ఆరోగ్యం, మనసు ప్రశాంతత అవుతుందని అందువల్ల ప్రతి ఒక్కరు యోగా నేర్చుకోవడం మంచిదని ప్రముఖ యోగా గురువు, ఉపాధ్యాయులు వెంకటాద్రి అన్నారు. ఆళ్లగడ్డ పట్టణంలో ఆదివారం రోటరీ క్లబ్ సమావేశం రోటరీ క్లబ్ అధ్యక్షులు రామకృష్ణారెడ్డి అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా యోగా గురువు వెంకటాద్రిని రోటరీ క్లబ్ అధ్యక్షులు రామకృష్ణారెడ్డి ఆధ్వర్యంలో సభ్యులందరూ శాలువాలు కప్పి పూల మాలలతో సన్మానించారు. ఈ సందర్భంగా వెంకటాద్రి మాట్లాడుతూ రోటరీ క్లబ్ సభ్యులు అందరూ కలిసి తనను సన్మానించడం ఆనందంగా ఉందన్నారు. ఈ సమావేశంలో పాస్ట్ ప్రెసిడెంట్, రిటైర్డ్ ప్రిన్సిపాల్ శంకర్ రెడ్డి, ప్రముఖ పారిశ్రామికవేత్త టీఎంసీ వేణుగోపాల్, బ్యాంకు బాలిరెడ్డి, శబరీష్ సత్యనారాయణ, పేరూరు విజయ్ కుమార్, పోలేపల్లి సత్యనారాయణ, ప్రముఖ న్యాయవాది సుబ్బారెడ్డి, బైసాని రవి ప్రకాష్, మాటీవీ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

విశాలాంధ్ర కర్నూలు
www.visalaandhra.com
కర్నూలు, సోమవారం 23, జూన్ 2025

కర్నూలు ఎడిషన్ కార్యాలయంలో విశాలాంధ్ర దినపత్రిక 73వ వార్షికోత్సవం సందర్భంగా వేడుకల్లో పాల్గొన్న సీపీఐ సీనియర్ నాయకులు కె.జగన్నాథం, ప్రజా నాట్యమండలి జిల్లా కార్యదర్శి నాగరాజు, విశాలాంధ్ర ఎడిషన్ మేనేజర్ కె.నాగరాజు, ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షుడు కె.శ్రీనివాసులు, బీసన్న, శరత్, రిపోర్టర్లు దస్తగిరి, సబ్ ఎడిటర్లు ఆర్. రవి కుమార్ శర్మ, కె. రంగడు, జి.మునిస్వామి, ఎడిషన్ సిబ్బంది తదితరులు

రాష్ట్ర వ్యాప్తంగా 23న చేపట్టిన యువత పోరు

విశాలాంధ్ర - కర్నూలు : రాష్ట్ర వ్యాప్తంగా నేడు తలపెట్టిన యువత పోరు నిరసన కార్యక్రమం విజయవంతం చేయాలని వైసీపీ యువజన విభాగం రాష్ట్ర ఉపాధ్యక్షులు బుట్టా ప్రతుల్ కోరారు. అధికార టీడీపీ కూటమి ప్రభుత్వంపై నిరసన తెలిపేందుకు యువత పోరు పేరిట రాష్ట్ర వ్యాప్తంగా ఈ నెల 23న నిరసన కార్యక్రమాన్ని చేపట్టిందని, ఈ కార్యక్రమం, టీడీపీ కూటమి అధికారంలోకి వచ్చినప్పుడు యువతకు, విద్యార్థులకు ఇచ్చిన హామీలను నిర్లక్ష్యంగా మర్చిపోయిన ప్రభుత్వాన్ని అడ్డుకునే లక్ష్యంతో నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఎన్నికల సమయంలో నిరుద్యోగ యువతకు, విద్యార్థులకు ఇచ్చిన హామీలను అధికార కూటమి ప్రభుత్వ అధికారి విస్మరించడం, వారికి న్యాయం చేయకుండా అనేక సమస్యలను ఏర్పరచడం పట్ల యువత ఆగ్రహం వ్యక్తం చేస్తున్నది. ఈ నిర్లక్ష్య ప్రభుత్వాన్ని నిలిపివేసే వరకు యువత పోరు కార్యక్రమం కొనసాగుతుంది. మన గొంతు వినిపించాల్సిన సమయం ఇప్పుడు వస్తోంన్నారు. పాలనా బాధ్యతలు చేపట్టిన తరువాత టీడీపీ ప్రభుత్వం యువత కోసం చేసిన హామీలను విస్మరించడం, వారి భవిష్యత్తుకు అడ్డంకులు సృష్టించడం దారుణం. ఈ చర్యలకు నిరసన తెలిపే బాధ్యత ప్రతి ఒక్క యువతపై ఉంది. యువత పోరు కార్యక్రమం కేవలం నిరసన కాదు, అది ప్రజాస్వామ్య విధానాలను నిలబెట్టుకునే ఒక ఉత్కంఠయుక్త ఉద్యమంగా మారిపోతుందిదని బుట్టా ప్రతుల్ యువతను ఉద్దేశించి పిలుపు ఇచ్చారు.

ఉత్సాహపూరితమైన వాతావరణంలో మహాసభలు

ఆదివారం - కర్నూలు : కర్నూలు డీవైఎఫ్ఐ న్యూసిటీ మహాసభలు ఆదివారం సంఘం జిల్లా కార్యాలయంలో జరిగాయి. మహాసభల ప్రారంభ సూచికంగా జిల్లా అధ్యక్షులు రాఘవేంద్ర డీవైఎఫ్ఐ జెండా ఆవిష్కరణ చేశారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు రాఘవేంద్ర, నగర కార్యదర్శి హుస్సేన్ బాష, మాజీ నాయకులు సి.హెచ్ సాయిబాబా మాట్లాడుతూ ప్రస్తుతం దేశంలో, రాష్ట్రంలో పాలకుల విధానాల వల్ల రోజురోజుకి నిరుద్యోగం పెరిగిపోతుందని, ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేట్, కార్పొరేట్ పరం చేయడం వల్ల డిగ్రీలు, పీజీలు, బీటెక్‌లు చేసిన యువత స్థానికంగా పరిశ్రమలు లేక వారి చదువుకు తగ్గ ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లేక ఇతర ప్రాంతాలకు వలసలు వెళ్లి బతకాల్సిన పరిస్థితి ఏర్పడిందని,దూర ప్రాంతాలకు వెళ్లలేని వారు కూలిపని చేసుకుంటూ, ఆటోలు వేసుకుంటూ రకరకాల పనులు బతుకుతున్నారని వారు తెలిపారు. చెడు వ్యసనాల వైపు వెళుతున్నారని,ప్రధానంగాడ్రగ్స్‌కు అలవాటు పడి జీవితాలను నాశనం చేసుకుంటున్నారన్నారు.

అబద్ధాలతో అందలమెక్కుతున్న

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు

విశాలాంధ్ర - ఆదోని : ఎన్నికల్లో ఇచ్చిన హామీలను నెరవేర్చపోకుండా అబద్దాలతో ప్రజలను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు మభ్యపెడుతున్నాయని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు పి.రామచంద్రయ్య అన్నారు. ఆదివారం సీపీఐ పట్టణ, మండల 20వ మహాసభల్లో భాగంగా మున్సిపల్ మైదానం నుండి ర్యాలీగా రెడ్డి హాస్టల్‌లోని మాజీ పట్టణ కార్యదర్శి కామ్రేడ్ మహాదేవ ఆచారి ప్రాంగణానికి చేరుకున్నారు. సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు అజయ్ బాబు జెండాను ఆవిష్కరించారు. సీపీఐ జిల్లా సమితి సభ్యుడు వీరేష్ అధ్యక్షతన జరిగిన సభ ప్రారంభానికి ముందు రెండు నిమిషాల పాటు మౌనం పాటించారు. ఈ సందర్భంగా సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు పి.రామచంద్రయ్య మాట్లాడుతూ దేశంలో సీపీఐ, కాంగ్రెస్ పార్టీలకే వందేళ్ల చరిత్ర కలిగి ఉందని, సంపూర్ణ స్వాతంత్ర కోసం పోరాడిన ఏకైక పార్టీ సీపీఐ అన్నారు. దేశంలో ఎన్నికలు ఎప్పుడు వచ్చినా మోడీ మత ప్రాతిపదికన మతాల మధ్య చిచ్చు పెట్టి, ఎన్నికల స్టంట్‌లో భాగంగా రాముడు, పాకిస్తాన్ రెండు పేర్లతో కాలం గడుపుతున్నాడని విమర్శించారు. కార్పొరేట్ శక్తులను పెంచి పోషిస్తూ నల్ల చట్టాలను అమలుపరుస్తూ రైతుల గోడును పట్టించుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఎన్నికల ముందు స్వామినాథన్ కమిషన్ అమలు చేస్తామని చెప్పి ఎన్నికల్లో గెలిచాక స్వామినాథన్ కమిషన్ సిఫారసు అమలు చేస్తే ఆర్థిక సంక్షోభం వస్తుందని మోడీ ప్రభుత్వం మాట మార్చిందని ఎద్దేవా చేశారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు 2047 విజన్ పెట్టుకుని ప్రజలను మోసం చేస్తున్నారని అన్నారు. రైతు ఆత్మహత్యలకు పరోక్షంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు బాధ్యత వహించాలన్నారు. మణిపూర్లో మహిళలను హింసించి చంపేస్తున్న మోడీ వెంటనే స్పందించక పోవడం సిగ్గుచేటన్నారు. జమ్ము పహల్గాం దాడుల్లో మతాన్ని అడ్డం పెట్టుకొని రాజకీయం చేసిన మోదీకి గోదిమీడియా కొమ్ము కాస్తుందని విమర్శించారు. రాష్ట్ర ఉత్తమ్ సూపర్ సిక్స్ పథకాలను అమలు చేయడంలో పూర్తిగా విఫలమైందని, 35 వేల ఎకరాల్లో అమరావతి నిర్మాణం పేరిట చంద్ర బాబు జిమ్మిక్కులు చేస్తున్నారు. పోలవరం ప్రాజెక్టు పూర్తి చేయకుండానే గోదావరి- బనకచర్ల ప్రాజెక్టు నిర్మాణం చేపడతావని రాష్ట్ర ప్రభుత్వం మరో అబద్ధానికి దారితీసింది అని అన్నారు. అప్పటి వైకాపా మంత్రి, ప్రస్తుత గుంతకల్లు ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాంపై ప్రతిపక్షంలో నిప్పులు చెరిగిన చంద్రబాబు, లోకేష్, టిడిపిలో చేర్చుకొని ఎమ్మెల్యేకి అవకాశం ఇవ్వడం జరిగిందని, టీడీపీ నుంచి గెలిచిన ఎమ్మెల్యే స్థానిక సంస్థల ఎన్నికల్లో వైసీపీ నాయకులు నిలబడకుండా చూస్తానని చెప్పడంపై చంద్రబాబు, లోకేష్ సమాధానం ఇవ్వాలని అన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలో వచ్చినప్పటి నుండి శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తూ రెడ్బుక్ పాలన కొనసాగుతుందని విమర్శించారు. వందేళ్ల ఏళ్ల చరిత్ర గల సీపీఐ ఎల్లప్పుడు ప్రజల పక్షాన ఉంటూ ప్రభుత్వాలకు వ్యతిరేకంగా పోరాటాలు కొనసాగిస్తుంద న్నారు. సీపీఐ జిల్లా కార్యదర్శి గిడ్డయ్య మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన సూపర్ సిక్స్ పథకాలను అమలు చేయడంలో పూర్తిగా విఫలమైందని, తల్లికి వందనం పథకం అమలు చేసి దాదాపు 20 లక్షల మందికి ఇప్పటివరకు తల్లికి వందనం రాలేదని అన్నారు. కర్నూలు జిల్లాలో తాగునీరు, సాగునీరు అందించేందుకు గుండ్రేవుల ప్రాజెక్టును వెంటనే పూర్తి చేయాలని అన్నారు. ఎన్నికల్లో గెలిచిన వెంటనే కర్నూలు జిల్లాను అన్ని రకాలుగా అభివృద్ధి చేస్తానని చెప్పిన చంద్రబాబు అధికారంలోకి వచ్చి ఏడాది పూర్తి అయినప్పటికీ జిల్లా అభివృద్ధికి బడ్జెట్లో ప్రత్యేక నిధులు కేటాయించలేదని ఎద్దేవ చేశారు. పేదల ఇంటి నిర్మాణం కోసం గ్రామాల్లో మూడు సెంట్లు, పట్టణాల్లో రెండు సెంట్లు స్థలాలు ఇచ్చి నిర్మాణానికి రూ.4.50 లక్షలు ఇస్తామని చెప్పి నేటి వరకు రాష్ట్ర ప్రభుత్వం పట్టించుకోకపోవడం దారుణమన్నారు. కూటమి ప్రభుత్వంలో ఇసుక, మద్యం, రేషన్ బియ్యం, మాఫియా ఎక్కువైందని ఆదోనిలో పట్టుబడిన రేషన్ బియ్యం మాయం కావడంలో అధికార పార్టీ నాయకుల హస్తముందని విమర్శించారు. సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి ఎస్.మునెప్ప మాట్లాడుతూ ప్రజల పక్షాన ఉంటూ ఎల్లప్పుడు పోరాటాలు చేయాలని, ప్రజలకు సీపీఐ జెండా అండగా ఉంటుందని అన్నారు. అంతకుముందు విశాలాంధ్ర 73వ వార్షికోత్సవం సందర్భంగా కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ సీనియర్ నాయకులు లక్ష్మి రెడ్డి, పట్టణ, మండల కార్యదర్శిలు సుదర్శన్, కల్లుబావి రాజు, బసాపురం గోపాల్, నాయకులు ఓబీ నాగరాజు, లక్ష్మీనారాయణ, ఎంకన్న, ఎల్లప్ప, విజయ్, ఏఐఎస్ఎఫ్ నాయకులు దస్తగిరి, సోమశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

విశాలాంధ్ర జాతీయ దినపత్రిక 73వ వార్షికోత్సవం సందర్భంగా కేక్ కట్ చేస్తున్న సీపీఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు పి.రామచంద్రయ్య, జిల్లా కార్యదర్శి బి.గిడ్డయ్య, పార్టీ శ్రేణులు

ఆంధ్రప్రదేశ్‌లో ఈస్ట్ మ్యాన్ క్లీన్ ఎనర్జీ విస్తరణ

విశాలాంధ్ర - కర్నూలు: ఈస్ట్ మ్యాన్ ఆటో, పవర్ లిమిటెడ్ అనేది ఒక సోలార్ ఎనర్జీ ఉత్పత్తులకు సంబంధించిన తయారీ సంస్థ. అది దాని పాదముద్రని ఆంధ్రప్రదేశ్ వరకు శక్తివంతమైన లైన్ అప్, అత్యధిక పనితీరుతో సోలార్ ఉత్పత్తులను అందిస్తుంది. మన్నికైన, నిలకడైన శక్తి కోసం పెరుగుతున్న డిమాండ్‌కు సమాధానంగా ఈస్ట్ మ్యాన్ ఇప్పుడు గ్రిడ్ టై ఇన్వెర్టర్స్, హైబ్రిడ్ ఇన్వెర్టర్లు, ఆఫ్ గ్రిడ్ ఇన్వెర్టర్లు, లీడ్ యాసిడ్, లిథియం బ్యాటరీలు, సోలార్ ప్యానల్స్‌ను అందిస్తుంది. వాటన్నటినీ గృహ అవసరాలకు, కమర్షియల్, పరిశ్రమలో వాడుక కోసం తయారు చేసారు. ఈస్ట్ మ్యాన్ ఇన్వెర్టర్ రేంజ్ అనేది రూఫ్ టాప్ సోలార్ సిస్టమ్స్‌ను ఎలాంటి అంతరాయం లేకుండా చెయ్యడానికి తయారు చేసారు. అవి వినియోగదారులకు కావాల్సిన సోలార్ ఎనర్జీని గ్రిడ్‌కు తిరిగి వెనక్కి పంపించడానికి సహాయపడతాయి. అలా అది ఎలెక్ట్రిసిటీ బిల్స్‌ను బాగా తగ్గిస్తుంది. పచ్చని శక్తి వాడుకకి మద్దతు ఇస్తుంది.

డీఎస్సీ అభ్యర్థులకు ఇక్కట్లు ఎందుకు

రాష్ట్ర ప్రభుత్వం డీఎస్సీ ప్రకటన చేసినప్పటి నుండి అభ్యర్థులు ఇబ్బందులకు గురవుతున్నారని జనతా ఫౌండేషన్ వ్యవస్థాపకులు కొత్తూరు సత్యనారాయణ గుప్త ఓ ప్రకటనలో ఆదివారం తెలిపారు. ఆరు మాసాలు గడువు ఇవ్వకుండా మూడు మాసాలు గడువు ఇవ్వడం ఒకవైపు ఆందోళన చేస్తుంటే ప్రభుత్వం పట్టించుకోకుండా పోయిందన్నారు. న్యాయస్థానాలను ఆశ్రయించినా ప్రభుత్వానికి విన్నవించుకున్న విద్యార్థులకు న్యాయం జరగలేదన్న అభిప్రాయానికి వచ్చారని ఆయన తెలిపారు. పరీక్షలకు సిద్ధమై పరీక్ష హాల్లో రాష్ట్రంలో పలు ప్రాంతాల్లో వివిధ కళాశాలలో ఉన్న కంప్యూటర్లు పనిచేయక స్టక్ అప్ ఇబ్బందులకు గురయ్యారని, ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.

12వ పీఆర్సీ కమిటీని నియమించాలి

విశాలాంధ్ర - కర్నూలు ఎడ్యుకేషన్: రాష్ట్ర ప్రభుత్వము తక్షణమే ఉద్యోగ ఉపాధ్యాయ పెన్షనర్లకు సంబంధించిన 12వ వేతన సవరణ సంఘాన్ని నియమించాలని రాష్ట్ర ఉపాధ్యక్షులు కరెకృష్ణ, జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు వెంకట్రాముడు, గట్టు తిమ్మప్పలు డిమాండ్ చేశారు. ఆదివారం స్థానిక బిర్లా గేట్ దగ్గర ఉండే డీటీఎఫ్ ప్రాంతీయ కార్యాలయంలో జిల్లా కమిటీ సమావేశం నిర్వహించారు. రాష్ట్ర ఉపాధ్యక్షులు కృష్ణ మాట్లాడుతూ ఇటీవల జిల్లాలో పదోన్నతులు పొందిన బదిలీ కాబడిన ఉపాధ్యాయులందరికీ క్యాడర్ స్ట్రెంత్ అప్‌గ్రేడ్ చేసి, రీఅపోర్సనేట్ అయిన ఉపాధ్యాయులందరికి జీతాలు చెల్లించాలని, నాడు-నేడు కింద నిలిచిపోయిన అదనపు తరగతి గదులను పూర్తి చేయాలని, విద్యార్థులందరికి పూర్తిస్థాయిలో ఉచిత పాఠ్యపుస్తకాలను అందించాలని తెలిపారు. ఉద్యోగ ఉపా ధ్యాయ పెన్షనర్లకు పెండింగ్లో ఉన్న పీఆర్సీ, డీఏ సరెండర్ లీవ్, మెడికల్ రియింబర్స్‌మెంట్ ప్రావిడెంట్ ఫండ్ బకాయిలను చెల్లించాలనిలి డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో రాష్ట్ర బాధ్యులు రత్నం ఏసేపు, మజాహర్ బాష, జిల్లా కమిటీ సభ్యులు రోషన్న, ఈశ్వర్ రెడ్డి, రామన్న, ముద్దురంగప్ప, వెంకటేశప్ప, నాగరాజు గౌడ్ పాల్గొన్నారు.

మహాసభలను జయప్రదం చేయండి

విశాలాంధ్ర - ఎమ్మిగనూరు: ఈ నెల 29, 30 తేదీల్లో జరగబోయే నియోజక వర్గ పార్టీ 11వ మహా సభలను జయప్రదం చేయాలని సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు పంపన్న గౌడ్, జి.రంగన్న కోరారు. ఆదివారం స్థానిక సీపీఐ కార్యాలయం, లెనిన్ భవనందు మహాసభ కరపత్రాలను విడుదల చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలో, కేంద్రంలో ఉన్న ఎన్డీఏ సర్కార్ ప్రజా వ్యతిరేక విధాన అవలంబిస్తూ ఎన్నికల ముందు ఇచ్చిన వాగ్దానాలను విస్మరించిందని, అందులో భాగంగానే విదేశాల్లో ఉన్న నల్లధనాన్ని వెలికి తీయ దంలో నరేంద్ర మోడీ పూర్తిగా చెందారన్నారు. రాష్ట్రంలో అధికారంలో ఉన్న కూటమి ఎన్నికల ముందు ఇచ్చిన సూపర్ సిక్స్ పథకాలను పూర్తిస్థాయిలో అమ లు చేయకుండా ప్రజలను మభ్యపెడుతున్నారని వారు తెలిపారు. ఈ కార్య క్రమంలో సిపిఐ సీనియర్ నాయకులు బజారి, కేసీ జబ్బర్, మద్దిలేటి నాయుడు సోమేశ్వర్ రెడ్డి, నందవరం మండల కార్యదర్శి గిడ్డయ్య, మహిళా సమాఖ్య పట్టణ, అధ్యక్ష, కార్యదర్శులు వాణి, ఈరమ్మ, సీపీఐ పట్టణ సహాయ కార్య దర్శి సమీయుల్లా, సిపిఐ మండల సహాయ కార్యదర్శి రాజీవ్‌లు పాల్గొన్నారు.

వేదవతి ప్రాజెక్టును 8 టీఎంసీల సామర్థ్యంతో నిర్మించాలి : పి.రామచంద్రయ్య

విశాలాంధ్ర - ఆస్పరి : దేశంలో అసమానతలను తొలగించి సమ సమాజమే స్థాపంగా పేదల కోసం పుట్టిన పార్టీ సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు పి.రామచంద్రయ్య అన్నారు. ఆదివారం మండల పరిధిలోని బిల్లేకల్లు గ్రామంలో సీపీఐ శాఖ మహాసభను ఘనంగా నిర్వహించారు. స్థానిక కూరగాయల మార్కెట్ నుండి ప్రధాన రహదారి మీదుగా సీపీఐ జెండా కట్ట వద్ద వరకు నినాదాలు చేస్తూ ర్యాలీ ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా పార్టీ సీనియర్ నాయకులు భీమన్న పార్టీ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ మహాసభకు ముఖ్య అతిథులుగా సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు పి.రామచంద్రయ్య, సీపీఐ జిల్లా కార్యదర్శి బి.గిడ్డయ్యలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రధాని మోదీ 11 ఏళ్ల కాలంలో ప్రజలకు ఇచ్చిన ఏ ఒక్క హామీని నేరవేర్చలేదని, మతతత్వ విధానాలను, హిందుత్వ భావజాలంపై రాజకీయాలు చేశారని ఆరోపించారు. మతోన్మాదాన్ని పెంచడంతోపాటు పారిశ్రామిక వేత్తలకు కొమ్ముకాస్తూ పేద ప్రజల సంక్షేమాన్ని విస్మరించిన బిజెపిని తరిమి కొడితే భారతదేశం అభివృద్ధి చెందుతుందన్నారు. రైతులకు శాపంగా మారిన వ్యవసాయ నల్ల చట్టాలను రద్దు చేయాలని, రైతులు పండిస్తున్న పంటలకు స్థిరీకరణ మద్దతు ధర ప్రకటించాలని, ఎమ్మెస్ స్వామినాథన్ కమిటీ సిఫారసులను తక్షణమే అమలు చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో ఎన్నికల హామీలను కూటమి ప్రభుత్వం తక్షణమే అమలు చేయాలని డిమాండ్ చేశారు. కర్నూలు జిల్లా సమగ్ర అభివృద్ధికి వంద కోట్ల రూపాయల నిధులు కేటాయించి ముఖ్యమంత్రి ఎన్నికల హామీని నిలబెట్టుకోవాలన్నారు. కర్నూలు జిల్లా పశ్చిమ ప్రాంతం ఆలూరు నిత్యం కరువు కాటకాలకు నిలియంగా మారిందని ఈ ప్రాంతం అభివృద్ధి, సస్యశ్యామలానికై హగరిపై వేదవతి ప్రాజెక్టును ఎనిమిది టీఎంసీల సామర్థ్యంతో నిర్మించాలన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై ప్రజలను చైతన్యవంతం చేయాలని, ప్రభుత్వాలు ఇచ్చిన హామీల పైన ప్రజల పక్షాన నిలబడి పోరాటాలకు సిద్ధం కావాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. అనంతరం గ్రామ శాఖ నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. శాఖ కార్యదర్శిగా బి.జయరాముడు, సహాయ కార్యదర్శిగా నాగేష్, హేమంత్, రంగస్వామి లను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి విరుపాక్షి, ఏపీ రైతు సంఘం జిల్లా అధ్యక్షులు నాగేంద్రయ్య, సీపీఐ జిల్లా సమితి సభ్యులు తిమ్మయ్య, కారన్న, వెంకట్, రాముడు రైతు సంఘం మండల అధ్యక్షులు బడేసాబ్, సీపీఐ నాయకులు రంగప్ప, నాగేష్, వీరేష, హనుమంతు, రామాంజనేయులు, పులికొండ, ఏఐవైఎఫ్ మండల్ నాయకులు సురేష్, రాజశేఖర్, వంశీ, నాగరాజు, యువరాజు తదితరులు పాల్గొన్నారు.

నేడు నగరపాలకలో ఫిర్యాదుల స్వీకరణ

విశాలాంధ్ర - కర్నూలు సిటీ : నగరపాలక సంస్థ కార్యాలయంలో సోమవారం ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు కమిషనర్ ఎస్.రవీంద్ర బాబు ఆదివారం ఓ ప్రకటనలో కోరారు. ఉదయం 10:30 గంటల నుండి ప్రజా ఫిర్యాదులను స్వీకరించడం జరుగుతుందని, అన్ని విభాగాల అధికారులు అందుబాటులో ఉంటారన్నారు. నగర పరిధిలోని ప్రజలకు తమ కాలనీల్లో ఏవైనా స్థానిక సమస్యలుంటే, లిఖితపూర్వకంగా ఫిర్యాదు చేయవచ్చని సూచించారు. నగర ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం కమిషనర్ సూచించారు.

ఒలంపిక్ డే సెలబ్రేషన్ ప్రారంభించిన జిల్లా ప్రధాన న్యాయమూర్తి

విశాలాంధ్ర - కర్నూలు ఎడ్యుకేషన్: ఒలంపిక్ డే రన్‌ను ఘనంగా జిల్లా ప్రధాన న్యాయమూర్తి జి.కబర్ది ఆదివారం పాత బస్టాండు కొండారెడ్డి బ్రిడ్జి వద్ద ప్రారంభించారు. ప్రతి క్రీడాకారుడు సోమవారం జరిగే ఒలంపిక్ డే నందు పాల్గొని విజయవంతం చేయాలని సూచిం చారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షులు హరినాథ్ చౌదరి, పోలీసు అధికారి మహబూబ్ బాషా, ఒలంపిక్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి శ్రీని వాసులు, అధ్యక్షులు జగదీష్, అసోసియేషన్ నాయకులు రామాంజ నేయులు, కేవీ సుబ్బారెడ్డి విద్యాసంస్థల అధినేత కేవీ సుబ్బారెడ్డి, క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

తాగునీటి సమస్య లేకుండా ప్రత్యేక చర్యలు

విశాలాంధ్ర - కర్నూలు సిటీ : నగరంలో నాట్ పబ్లిక్ హెల్త్ కార్మికుల సమ్మె నేపథ్యంలో తాగునీటి సరఫరాకు అంతరాయం ఏర్పడ కుండా, ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నట్లు నగరపాలక కమిషనర్ ఎస్.రవీంద్ర బాబు తెలిపారు. ఆదివారం ఆయన అశోక్ నగర్ నీటి శుద్ధి కేంద్రాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కొన్ని రోజులుగా తాగునీటి సరఫరా విభాగంతో వివిధ విభాగాల్లో పనిచేస్తున్న నాన్ పబ్లిక్ హెల్త్ కార్మికులు, వేతనాల పెంపు విషయమై సమ్మెలోకి వెళ్లారని, అయినప్పటికీ నగరంలో ప్రజలకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా పకడ్బందీ చర్యలు తీసుకుంటున్నామని వెల్లడించారు. రోజువారీ కాలకృత్యాల్లో నీరు నిత్యవసరమని దృష్టి ఉంచుకుని, ప్రజలకు ఎలాంటి ఇబ్బందీ లేకుండా కొంతమంది తాత్కాలిక కార్మికులతో నీటి సరఫరా మెరుగ్గా సరఫరా చేస్తున్నామన్నారు. ఎక్కడైనా సమస్య ఉంటే స్థానిక ట్యాబ్ ఇంస్పెక్టర్, సంబంధిత సచివాలయంలో అమినిటీస్ కార్యదర్శి సంప్రదించాలని కోరారు. మొదట్లో కొంత ఇబ్బంది కలిగినప్పటికీ ఇప్పుడు వాటిని దాదాపు అధిగమించామన్నారు.

త్వరలో సిటీ, జిల్లా కమిటీలను ఏర్పాటు చేస్తాం

విశాలాంధ్ర - కర్నూలు: త్వరలో సిటీ, జిల్లా కమిటీలను ఏర్పాటు చేస్తామని ఏపీ మెడికల్ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఎస్.బాలు నాయక్ ఓ ప్రకటనలో తెలిపారు. యూనియన్ 1953 నుండి వైద్య ఉద్యోగుల హక్కుల సమస్యల పరిష్కారం కోసం నాయకులు అనేక పోరాటాలు చేసి, విజయం సాధించిన చరిత్ర ఏపీ మెడికల్ ఎంప్లాయిస్ యూనియన్‌కి ఉందన్నారు. 2023 నుండి ఇతర సంఘాల లాగా ప్రివిలేజ్ ఇవ్వాలని, బదిలీల నుండి మినహాయింపు ఇవ్వాలని పలుమార్లు విన్నవించామని, జీవో నెం.344 జీవోలో ఉన్న బెనిఫిట్ అన్ని ఇవ్వాలని ఏపీ మెడికల్ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎ.గిరి బాబు ఏపీ హైకోర్టును ఆశ్రయించినట్లు తెలిపారు. ఇటీవల ఉన్న బెనిఫిట్స్ అన్ని వర్తింపచేయాలని రాష్ట్ర హైకోర్టు ఉత్తర్వులిచ్చిందని, ఇది యూనియన్ సాధించిన విజయంగా ఆయన పేర్కొన్నారు. త్వరలో పారామెడికల్ సిబ్బంది, స్టాఫ్ నర్స్, హెడ్‌నర్స్, జూనియర్, సీనియర్ అసిస్టెంట్లు, వైద్య ఉద్యోగులందరిని కలుపుకొని సిటీ, జిల్లా కమిటీలను ఏర్పాటు చేసి, యూనియన్‌ను బలోపేతం చేస్తానని పేర్కొన్నారు.

పేదల పక్షపాతి సీపీఐ

విశాలాంధ్ర - నందవరం: మండల పరిధిలోని గురజాల గ్రామంలో సీపీఐ గ్రామ శాఖ మహాసభ సయ్యద్ బాష అధ్యక్షతన నిర్వహించారు. ఈ సభకు ముఖ్య అతిథులుగా సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు పంపన్న గౌడ్, మండల కార్యదర్శి గిడ్డయ్యలు హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సీపీఐ పేదల పక్షాన నిరంతరం పోరాటం చేస్తుందని, గతంలో గురజాల గ్రామంలో పెత్తందారే వ్యవస్థకు వ్యతిరేకంగా పోరాటాలు చేసిందని, రోడ్లు, డ్రైనేజీలు, విద్యుత్ సమస్యల మీద ప్రజల పక్షాన పోరాటాలు చేసిందని, మైనార్టీ స్మశానం కోసం పోరాటం చేసిందని తెలిపారు. భవిష్యత్తులో కేంద్రంలోనూ రాష్ట్రంలోనూ కూటమి ప్రభుత్వాలు అనుస రిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా పోరాటాలు సాగిస్తుం దన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ కార్యదర్శిగా సయ్యద్ భాషతో పాటు పది మంది సభ్యులను నూతన కమిటీగా ఎన్నుకున్నారు.

మండల సభలు జయప్రదం చేయండి : సీపీఐ



విశాలాంధ్ర- వెల్దుర్తి: మండల సభలు జయప్రదం చేయాలని సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు నభీరసూల్, ఏఐవైఎఫ్ మాజీ జాతీయ కార్యదర్శి కటారికొండ సర్పంచ్ లెనిన్ బాబు కోరారు. ఆదివారం స్థానిక సీపీఐ కార్యాలయంలో మండల సమావేశ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు నబి రసూల్, ఏఐవైఎఫ్ మాజీ జాతీయ కార్యదర్శి కటారికొండ సర్పంచ్ లెనిన్ బాబు హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ క్రిష్ణగిరి, వెల్దుర్తి, మండలాల మహాసభను జూలై 3న జయప్రదం చేయాలని కోరారు. జిల్లా సమగ్ర అభివృద్ధి కోసం నిధులు కేటాయించాలని, ప్రాజెక్టులకు పూర్తి చేయాలని కూటమి ప్రభుత్వం అధికారం, లేక వచ్చిన తర్వాత సూపర్ సిక్స్ పథకాలను గాలిలో వదిలేసిందని, తక్షణమే ప్రభుత్వం ఇచ్చిన హామీలు నిలబెట్టుకోవాలన్నారు. మండలాల్లో డ్రైనేజీ, కాలువలు, తాగునీటి, ఇంటి స్థలాలపై, సీసీ రోడ్ల సమస్యలపై మండలంలో ఎదుర్కొంటున్న ప్రజా సమస్యలపై నిరంతరం పోరాటాలకు సిద్ధం కావాలని సీపీఐ బృందం పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సహాయ కార్యదర్శి బొంతిరాళ్ల సర్పంచ్ రవి మోహన్, సీపీఐ మండల కార్యదర్శి టి.కృష్ణ, క్రిష్ణగిరి మండల కార్యదర్శి ఖలీల్ బాష, ఆటో యూనిట్ జిల్లా నాయకులు ఏసన్న, ఏఐటీయూసీ మండల అధ్యక్షుడు మాధవ్ స్వామి, పట్టణ కార్యదర్శులు గిరిబాబు, చిన్నమాదులు తదితరులు పాల్గొన్నారు.

మరిన్ని వార్తలు E-PAPERలో...

విశాలాంధ్ర కర్నూలు/నంద్యాల
www.visalaandra.com
కర్నూలు, సోమవారం 23, జూన్ 2025

పోరాటాల ఫలితంగా వ్యవసాయ యూనివర్సిటీ ప్రారంభం

విశాలాంధ్ర - జూపాడుబంగ్లా : సీపీఐ ఆధ్వర్యంలో ఎన్నో సంవత్సరాల నుండి తంగేడంచ ఫారం భూముల 1634 ఎకరాలు భూముల అభివృద్ధి కోసం ఎన్నో సంవత్సరాల నుండి పోరాటం చేస్తున్న తరుణంలో గతంలో ఈ విషయంపై వ్యవసాయ శాఖ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి బి.రాజశేఖర్ దృష్టికి సీపీఐ జిల్లా నాయకులు ఎం.రమేష్ బాబు తీసుకువెళ్లడంతో రాష్ట్ర ప్రభుత్వం నేడు మెగాసీడు పార్కు అభివృద్ధికి కొత్త బోర్డు ఏర్పాటు చేయడం హర్షించదగ్గ విషయమని సీపీఐ జిల్లా నాయకులు ఎం.రమేష్ బాబు ఆదివారం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తంగడంచ ఫారం భూములు అన్యాక్రాంతం కాకుండా ఈ ప్రాంత అభివృద్ధికి, నిరుద్యోగులకు ఉపాధి కల్పించే విధంగా వ్యవసాయ యూనివర్సిటీ ఏర్పాటు చేయాలని సీపీఐ పోరాటంచేసిందన్నారు. గత 15ఏళ్లుగా ప్రజాప్రతినిధులకు అధికారులకు వినతి పత్రాలుతోపాటు పోరాటాలు నిర్వహించడం జరిగిందన్నారు. ఈ ప్రభుత్వం స్పందించి దాదాపు 40వేల మందికి ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించే దిశగా 623 ఎకరాల భూములను కేటాయించడం హర్షించ దగ్గ విషయం అన్నారు. సీడ్ పార్క్ ఏర్పాటుకు రూ.670 కోట్లు నిధులు ఖర్చు అవుతుందని ప్రభుత్వం అంచనా వేసింది. దీని వెనక ఎన్నో పోరాటాలు ఉన్నాయని ఆయన తెలిపారు. భవిష్యత్తులో మెగాసిడ్ పార్కులో స్థానిక నిరుద్యోగ యువతకు 75శాతం ఉద్యోగాలు కల్పించాలని సిపిఐ కోరుతున్నదని ఈ విషయంపై ప్రజాప్రతినిధులు ఆలోచించాలని ఆయన అన్నారు.

దేశాభివృద్ధి వికసిత్ భారత్ లక్ష్యం

విశాలాంధ్ర - డోన్ రూరల్: అన్ని రంగాలలో భారతదేశాన్ని అభివృద్ధి వైపు తీసుకువెళ్లడమే వికసిత్ భారత్ లక్ష్యమని మాజీ ఎమ్మెల్యే కాపు రామచంద్రారెడ్డి అన్నారు. ప్రధానమంత్రి మోడీ ప్రభుత్వం 11 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా నియోజకవర్గ అసెంబ్లీ కన్వీనర్ సందు వెంకటరమణ, కిసాన్ మోర్చరాష్ట్ర కార్యవర్గ సభ్యులు హేమ సుందర్ రెడ్డి ఆధ్వర్యంలో ఆదివారం ఏర్పాటు చేసిన భారీ ర్యాలీ పాత బస్టాండ్ నుండి రూరల్ పోలీస్ స్టేషన్ దగ్గర ఉన్న రాయల్ కమ్యూనిటీ హాల్ వరకు కొనసాగింది. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో కాపు రామ చంద్రారెడ్డి, నంద్యాల నియోజకవర్గ ఇన్చార్జ్ అభిరుచి మధు మాట్లాడుతూ బిజెపిలో పార్టీని నమ్ముకుని పని చేస్తే పదవులు వస్తాయని తెలిపారు. కమలం పార్టీలో వ్యక్తులు వస్తూ పోతూ ఉంటారని, పార్టీ శాశ్వతం అని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వాలకు కేంద్ర ప్రభుత్వమే అన్ని పథకాలు అమలు పరిచే విధంగా సహాయ సహకారాలు అందిస్తుందని, శాంతి భద్రతలలో బిజెపి ప్రభుత్వం ఏ దేశానికి కూడా తలవంచకుండా సొంత ఆయుధ సామాగ్రిని సమకూర్చుకుందని తెలిపారు. భారతదేశం అభివృద్ధి చెందాలంటే మోడీ లాంటి నాయకులు భారత దేశానికి అవసరమని అన్నారు. ఈ సమావేశంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మేడ మురళి, దామోదర్ రెడ్డి, లింగన్న, జిల్లా కార్యదర్శి శివన్న, మండల అధ్యక్షుడు బొంకూరి రవికుమార్, బీజేపీ సీనియర్ నాయకుడు భోగ్గరపు నటరాజ్, పట్టణ అధ్యక్షులు బద్రి సుధాకర్ శివ కృష్ణ, నిమ్మ కాయల సుధాకర్, ఆర్మీ రామయ్య,పాల్గొన్నారు.

నేడు నగరపాలకలో ఫిర్యాదుల స్వీకరణ

విశాలాంధ్ర - కర్నూలు సిటీ : నగరపాలక సంస్థ కార్యాలయంలో సోమవారం ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు కమిషనర్ ఎస్.రవీంద్ర బాబు ఆదివారం ఓ ప్రకటనలో కోరారు. ఉదయం 10:30 గంటల నుండి ప్రజా ఫిర్యాదులను స్వీకరించడం జరుగుతుందని, అన్ని విభాగాల అధికారులు అందుబాటులో ఉంటారన్నారు. నగర పరిధిలోని ప్రజలకు తమ కాలనీల్లో ఏవైనా స్థానిక సమస్యలుంటే, లిఖితపూర్వకంగా ఫిర్యాదు చేయవచ్చని సూచించారు. నగర ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం కమిషనర్ సూచించారు.

ఒలంపిక్ డే సెలబ్రేషన్ ప్రారంభించిన జిల్లా ప్రధాన న్యాయమూర్తి

విశాలాంధ్ర - కర్నూలు ఎడ్యుకేషన్: ఒలంపిక్ డే రన్‌ను ఘనంగా జిల్లా ప్రధాన న్యాయమూర్తి జి.కబర్ది ఆదివారం పాత బస్టాండు కొండారెడ్డి బ్రిడ్జి వద్ద ప్రారంభించారు. ప్రతి క్రీడాకారుడు సోమవారం జరిగే ఒలంపిక్ డే నందు పాల్గొని విజయవంతం చేయాలని సూచిం చారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షులు హరినాథ్ చౌదరి, పోలీసు అధికారి మహబూబ్ బాషా, ఒలంపిక్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి శ్రీని వాసులు, అధ్యక్షులు జగదీష్, అసోసియేషన్ నాయకులు రామాంజ నేయులు, కేవీ సుబ్బారెడ్డి విద్యాసంస్థల అధినేత కేవీ సుబ్బారెడ్డి, క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

తాగునీటి సమస్య లేకుండా ప్రత్యేక చర్యలు

విశాలాంధ్ర - కర్నూలు సిటీ : నగరంలో నాట్ పబ్లిక్ హెల్త్ కార్మికుల సమ్మె నేపథ్యంలో తాగునీటి సరఫరాకు అంతరాయం ఏర్పడ కుండా, ప్రత్యేక చర్య లు తీసుకుంటున్నట్లు నగరపాలక కమిషనర్ ఎస్.రవీంద్ర బాబు తెలిపారు. ఆదివారం ఆయన అశోక్ నగర్ నీటి శుద్ధి కేంద్రాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కొన్ని రోజులుగా తాగునీటి సరఫరా విభాగంతో వివిధ విభాగాల్లో పనిచేస్తున్న నాన్ పబ్లిక్ హెల్త్ కార్మికులు, వేతనాల పెంపు విషయమై సమ్మెలోకి వెళ్లారని, అయినప్పటికీ నగరంలో ప్రజలకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా పకడ్బందీ చర్యలు తీసుకుంటున్నామని వెల్లడించారు. రోజువారీ కాలకృత్యాల్లో నీరు నిత్యవసరమని దృష్టి ఉంచుకుని, ప్రజలకు ఎలాంటి ఇబ్బందీ లేకుండా కొంతమంది తాత్కాలిక కార్మికులతో నీటి సరఫరా మెరుగ్గా సరఫరా చేస్తున్నామన్నారు. ఎక్కడైనా సమస్య ఉంటే స్థానిక ట్యాబ్ ఇంస్పెక్టర్, సంబంధిత సచివాలయంలో అమినిటీస్ కార్యదర్శి సంప్రదించాలని కోరారు. మొదట్లో కొంత ఇబ్బంది కలిగినప్పటికీ ఇప్పుడు వాటిని దాదాపు అధిగమించామన్నారు.

త్వరలో సిటీ, జిల్లా కమిటీలను ఏర్పాటు చేస్తాం

విశాలాంధ్ర - కర్నూలు: త్వరలో సిటీ, జిల్లా కమిటీలను ఏర్పాటు చేస్తామని ఏపీ మెడికల్ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఎన్.బాలు నాయక్ ఓ ప్రకటనలో తెలిపారు. యూనియన్ 1953 నుండి వైద్య ఉద్యోగుల హక్కుల సమస్యల పరిష్కారం కోసం నాయకులు అనేక పోరాటాలు చేసి, విజయం సాధించిన చరిత్ర ఏపీ మెడికల్ ఎంప్లాయిస్ యూనియన్‌కి ఉందన్నారు. 2023 నుండి ఇతర సంఘాల లాగా ప్రీవిలేజ్ ఇవ్వాలని, బదిలీల నుండి మినహాయింపు ఇవ్వాలని పలుమార్లు విన్నవించామని, జీవో నెం.344 జీవోలో ఉన్న బెనిఫిట్ అన్ని ఇవ్వాలని ఏపీ మెడికల్ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎ.గిరి బాబు ఏపీ హైకోర్టును ఆశ్రయించినట్లు తెలిపారు. ఇటీవల ఉన్న బెనిఫిట్స్ అన్ని వర్తింపచేయాలని రాష్ట్ర హైకోర్టు ఉత్తర్వులిచ్చిందని, ఇది యూనియన్ సాధించిన విజయంగా ఆయన పేర్కొన్నారు. త్వరలో పారామెడికల్ సిబ్బంది, స్టాఫ్ నర్స్, హెడ్‌నర్స్, జూనియర్, సీనియర్ అసిస్టెంట్లు, వైద్య ఉద్యోగులందరిని కలుపుకొని సిటీ, జిల్లా కమిటీలను ఏర్పాటు చేసి, యూనియన్‌ను బలోపేతం చేస్తానని పేర్కొన్నారు.

ఈ నెల 26న మెగా జాబ్ మేళా

విశాలాంధ్ర - నందికొట్కూరు : పట్టణంలోని స్థానిక డిగ్రీ కళాశాల ఆవరణమునందు రాష్ట్ర నైపుణ్య అభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో ఈనెల 26వ తేదీన మెగా జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ సునీత జిల్లా నైపుణ్య అభివృద్ధి అధికారి శ్రీకాంత్ రెడ్డి తెలిపారు. ఆదివారం జాబ్ మేళాకు సంబంధించిన పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు తెలియజేస్తూ ఈ జాబ్ మేళాకు 10 ప్రైవేట్ కంపెనీల ప్రతినిధులు హాజరవుతున్నారని, ఈ జాబ్ మేళాకు పదవ తరగతి, ఐటిఐ, ఇంటర్, డిప్లమా, డిగ్రీ, పీజీ, బీటెక్ పూర్తి చేసిన వారు అర్హులన్నారు. నియోజవర్గ పరిధిలో ఉన్న నిరుద్యోగులు ఈ అవకాశానికి సద్వినియోగం చేసుకోవాలన్నారు.

అంబేద్కర్ విగ్రహం ఏర్పాటుకు నిర్లక్ష్యం తగదు

విశాలాంధ్ర బ్యూరో - నంద్యాల : నంద్యాల పట్టణం బొమ్మలసత్రంలో గల డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహం ఏర్పాటుకు నిర్లక్ష్యం తగదని కాంగ్రెస్ పార్టీ నాయకులు అన్నారు. ఈ సందర్భంగా బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహం వద్ద నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో నంద్యాల కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు దాసరి చింతలయ్య, మాజీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డాక్టర్ చింతల మోహన్ రావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చాలా రోజుల నుంచి గత ప్రభుత్వం నిర్లక్ష్యం చేసి డాక్టర్ బాబాసాహెబ్ విగ్రహాన్ని అక్కడే ముసుకు తొలగించకుండా ఐదు సంవత్సరాల కాలాన్ని వృధా చేసి విగ్రహాల ఏర్పాటు చేయకుండానే వెళ్లిపోయిన అప్పటి యంత్రాంగ నిర్లక్ష్యాన్ని నిలదీస్తూ ప్రజా సంఘాలు రాజకీయ పార్టీలు ఎన్నో నిరసన కార్యక్రమాలు చేయడం జరిగిందనీ, దానికి ఇప్పటి కూటమి ప్రభుత్వం ఒక నెల లోపల ఏర్పాటు చేస్తామని కలెక్టర్ తో హామీ ఇప్పించి మున్సిపల్ ఆఫీస్ ఆవరణలో భూమి పూజ నిర్వహించి మళ్లీ చలనం లేని విధంగా మళ్లీ మభ్య పెట్టే ప్రయత్నం చేస్తున్నారని దీని మీద మంత్రి ఫరూక్, ఎంపీ స్పందించి నిర్లక్ష్యం జరగకుండా చూడాలని కాంగ్రెస్ పార్టీ డిమాండ్ చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీశైలం నియోజకవర్గం కోఆర్డినేషన్ కన్వీనర్ జజరా రవిబాబు, జిల్లా ఉపాధ్యక్షులు చాబోలి సలాం, బోయిలకుంట్ల సలీం, యూత్ కాంగ్రెస్ అంజి, మైనారిటీ నాయకులు హమ్మద్ హుస్సేన్ పాల్గొన్నారు.

ఘనంగా ఎస్డీపీఐ 17వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

విశాలాంధ్ర బ్యూరో - నంద్యాల : సోషల్ డెమొక్రటిక్ పార్టీ ఆఫ్ ఇండియా 17వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు అసెంబ్లీ అధ్యక్షులు వి.హనీఫ్ ఆధ్వర్యంలో నంద్యాల పట్టణంలో ఎంతో ఉత్సాహంగా నిర్వహించారు. ఈ వేడుకలకు ముఖ్య అతిథిగా హాజరైన నంద్యాల జిల్లా అధ్యక్షులు మణిహారం హనీఫ్ పార్టీ పతకాన్ని ఆవిష్కరించారు. కార్యక్రమంలో జిల్లా, అసెంబ్లీ స్థాయి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. అనంతరం నంద్యాల గాంధీ చౌక్‌లో ఎస్‌డిపిఐ కార్యకర్తల ఆధ్వర్యంలో రక్తదాన శిబిరాన్ని జిల్లా ప్రధాన కార్యదర్శి ఎజాస్ హుస్సేన్ ప్రారంభించారు. ఈ రక్తదాన శిబిరంలో ఎస్ డిపిఐ, నాయకులు, కార్యకర్తలు, నంద్యాల యువత పెద్ద ఎత్తున పాల్గొని తమ సామాజిక బాధ్యతను చాటిచెప్పారు. ఈ సందర్భంగా హనీఫ్ మాట్లాడుతూ ఎస్‌డిపిఐ పార్టీ 16 సంవత్సరాల విజయ యాత్రను పూర్తి చేసుకుందనీ, 'ఆకలి నుండి స్వేచ్ఛ - భయం నుండి స్వేచ్ఛ అనే నినాదంతో దేశ వ్యాప్తంగా ఎస్‌డిపిఐ వ్యాపించింద న్నారు. సామాజిక న్యాయం, సమాన అభివృద్ధి, నిజమైన ప్రజాస్వామ్యం కోసం ఈ పార్టీ కట్టుబడి ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్‌డిపిఐ జిల్లా అసెంబ్లీ నాయకులు సుల్తాన్, అమీర్ ముల్లా, అబ్దుల్ కలాం, సమీఉల్లా, కరిముల్లా, మజీద్ ఖాన్, సులేమాన్, జిలాన్ భాష, నూరుల్లా, అక్తర్ హుస్సేన్, కరిముల్లా పాల్గొన్నారు.

దివ్యాంగుల ఉపకరణాల ప్రత్యేక వైద్య శిబిరం సద్వినియోగం చేసుకోండి

విశాలాంధ్ర బ్యూరో - నంద్యాల : నంద్యాల ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి చొరవతో కేంద్ర ప్రభుత్వ సామాజిక న్యాయం, సాధికారిత మంత్రిత్వ శాఖ తరపున, దివ్యాంగుల, వృద్ధుల సహాయ పరికరాలు, ఉపకరణాల వైద్య శిబిరం సద్వినియోగం చేసుకోవాలని జిల్లా దివ్యాంగుల సంక్షేమ సంఘం తరపున గౌరవ అధ్యక్షులు డాక్టర్ రవికృష్ణ, అధ్యక్షులు ఎంపీవి రమణయ్య, కార్యదర్శి రామలింగం తెలిపారు. ఉచిత పథకం ఎడిఐపిలో భాగంగా, భారత కృత్రిమ అవయవాల తయారీ కార్పొరేషన్, అలిమ్ కో సహకారంతో నంద్యాల జిల్లా కలెక్టర్ రాజకుమారి ఆధ్వర్యంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విభిన్న ప్రతిభావంతులు, వృద్ధుల సంక్షేమ శాఖ, ఆధ్వర్యంలో నంద్యాల జిల్లా కార్యాలయం అసిస్టెంట్ డైరెక్టర్ ఫాతిమా నిర్వహణలో ఈ నెల 26వ తేదీ గురువారం ఉదయం 10గంటల నుండి సాయంత్రం ఐదు గంటల వరకు మున్సిపల్ టౌన్ హాల్ లో ఏర్పాటుచేసిన ప్రత్యేక శిబిరంలో హాజరైన దివ్యాంగులు, వృద్ధులను పరీక్షించి వారికి అవసరమైన వారికి బ్యాటరీతో నడిచే మూడు చక్రాల సైకిళ్లు, మూడు చక్రాల సైకిళ్ళు, చక్రాల కుర్చీలు, చంక కర్రలు, వినికిడి యంత్రాలు, అంధుల చేతి కర్రలు ఉచితంగా అందించడానికి ఎంపిక చేయడం జరుగుతుంది. ఈ శిబిరానికి హాజరయ్యే వారు సదరం ధ్రువీకరణ పత్రం, ఆధార్ కార్డు, రేషన్ కార్డు, కుల ధ్రువీకరణ పత్రం, వికలత్వం కనిపించే ఫోటోలు మూడు, స్వావలంబన కార్డులు తీసుకురావలసి ఉంటుంది. పరికరాలు తయారైన తర్వాత ఎంపికైన వారికి అందజేస్తారని తెలిపారు. ఈ శిబిరాలు నంద్యాల తర్వాత జూన్ 28వ తేదీ నందికొట్కూరులో, జూలై నెలలో ఒకటో తేదీ ఆళ్లగడ్డలో, 4వ తేదీ ఆత్మకూరులో, 8వ తేదీ బనగానపల్లె, 11వ తేదీ డోన్, 15వ తేదీ పాణ్యంలో నిర్వహిస్తారు. ఈ సదవకాశాన్ని నంద్యాల జిల్లాలో ఉన్న దివ్యాంగులు, వృద్ధులు సద్వినియోగం చేసుకోవాలని, ఆయా తేదీల్లో ఈ శిబిరాలకు అవసరం ఉన్న ప్రతి ఒక్కరూ హాజరు కావాలని జిల్లా దివ్యాంగుల సంక్షేమ సంఘం తరపున గౌరవ అధ్యక్షులు డాక్టర్ రవికృష్ణ, అధ్యక్షులు ఎంపీవి రమణయ్య, కార్యదర్శి రామలింగం విజ్ఞప్తి చేశారు.

ఆంధ్రప్రదేశ్‌లో ఈస్ట్ మ్యాన్ క్లీన్ ఎనర్జీ విస్తరణ

విశాలాంధ్ర - కర్నూలు: ఈస్ట్ మ్యాన్ ఆటో, పవర్ లిమిటెడ్ అనేది ఒక సోలార్ ఎనర్జీ ఉత్పత్తులకు సంబంధించిన తయారీ సంస్థ. అది దాని పాదముద్రని ఆంధ్రప్రదేశ్ వరకు శక్తివంతమైన లైన్ అప్, అత్యధిక పనితీరుతో సోలార్ ఉత్పత్తులను అందిస్తుంది. మన్నికైన, నిలకడైన శక్తి కోసం పెరుగుతున్న డిమాండ్‌కు సమాధానంగా ఈస్ట్ మ్యాన్ ఇప్పుడు గ్రిడ్ టై ఇన్వెర్టర్స్, హైబ్రిడ్ ఇన్వెర్టర్లు, ఆఫ్ గ్రిడ్ ఇన్వెర్టర్లు, లీడ్ యాసిడ్, లిథియం బ్యాటరీలు, సోలార్ ప్యానల్స్‌ను అందిస్తుంది. వాటన్నటినీ గృహ అవసరాలకు, కమర్షియల్, పరిశ్రమలో వాడుక కోసం తయారు చేసారు. ఈస్ట్ మ్యాన్ ఇన్వెర్టర్ రేంజ్ అనేది రూఫ్ టాప్ సోలార్ సిస్టమ్స్‌ను ఎలాంటి అంతరాయం లేకుండా చెయ్యడానికి తయారు చేసారు. అవి వినియోగదారులకు కావాల్సిన సోలార్ ఎనర్జీని గ్రిడ్‌కు తిరిగి వెనక్కి పంపించడానికి సహాయపడతాయి. అలా అది ఎలెక్ట్రిసిటీ బిల్స్‌ను బాగా తగ్గిస్తుంది. పచ్చని శక్తి వాడుకకి మద్దతు ఇస్తుంది.

డీఎస్సీ అభ్యర్థులకు ఇక్కట్లు ఎందుకు

రాష్ట్ర ప్రభుత్వం డీఎస్సీ ప్రకటన చేసినప్పటి నుండి అభ్యర్థులు ఇబ్బందులకు గురవుతున్నారని జనతా ఫౌండేషన్ వ్యవస్థాపకులు కొత్తూరు సత్యనారాయణ గుప్త ఓ ప్రకటనలో ఆదివారం తెలిపారు. ఆరు మాసాలు గడువు ఇవ్వకుండా మూడు మాసాలు గడువు ఇవ్వడం ఒకవైపు ఆందోళన చేస్తుంటే ప్రభుత్వం పట్టించుకోకుండా పోయిందన్నారు. న్యాయస్థానాలను ఆశ్రయించినా ప్రభుత్వానికి విన్నవించుకున్న విద్యార్థులకు న్యాయం జరగలేదన్న అభిప్రాయానికి వచ్చారని ఆయన తెలిపారు. పరీక్షలకు సిద్ధమై పరీక్ష హాల్లో రాష్ట్రంలో పలు ప్రాంతాల్లో వివిధ కళాశాలలో ఉన్న కంప్యూటర్లు పనిచేయక స్టక్ అప్ ఇబ్బందులకు గురయ్యారని, ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.

12వ పీఆర్సీ కమిటీని నియమించాలి

విశాలాంధ్ర - కర్నూలు ఎడ్యుకేషన్: రాష్ట్ర ప్రభుత్వము తక్షణమే ఉద్యోగ ఉపాధ్యాయ పెన్షనర్లకు సంబంధించిన 12వ వేతన సవరణ సంఘాన్ని నియమించాలని రాష్ట్ర ఉపాధ్యక్షులు కరెకృష్ణ, జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు వెంకట్రాముడు, గట్టు తిమ్మప్పలు డిమాండ్ చేశారు. ఆదివారం స్థానిక బిర్లా గేట్ దగ్గర ఉండే డీటీఎఫ్ ప్రాంతీయ కార్యాలయంలో జిల్లా కమిటీ సమావేశం నిర్వహించారు. రాష్ట్ర ఉపాధ్యక్షులు కృష్ణ మాట్లాడుతూ ఇటీవల జిల్లాలో పదోన్నతులు పొందిన బదిలీ కాబడిన ఉపాధ్యాయులందరికీ క్యాడర్ స్ట్రెంత్ అప్‌గ్రేడ్ చేసి, రీఅపోర్సనేట్ అయిన ఉపాధ్యాయులందరికి జీతాలు చెల్లించాలని, నాడు-నేడు కింద నిలిచిపోయిన అదనపు తరగతి గదులను పూర్తి చేయాలని, విద్యార్థులందరికి పూర్తిస్థాయిలో ఉచిత పాఠ్యపుస్తకాలను అందించాలని తెలిపారు. ఉద్యోగ ఉపా ధ్యాయ పెన్షనర్లకు పెండింగ్లో ఉన్న పీఆర్సీ, డీఏ సరెండర్ లీవ్, మెడికల్ రియిబర్స్‌మెంట్ ప్రావిడెంట్ ఫండ్ బకాయిలను చెల్లించాలనిలి డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో రాష్ట్ర బాధ్యులు రత్నం ఏసేపు, మజాహర్ బాష, జిల్లా కమిటీ సభ్యులు రోషన్న, ఈశ్వర్ రెడ్డి, రామన్న, ముద్దురంగప్ప, వెంకటేశప్ప, నాగరాజు గౌడ్ పాల్గొన్నారు.

మహాసభలను జయప్రదం చేయండి

విశాలాంధ్ర - ఎమ్మిగనూరు: ఈ నెల 29, 30 తేదీల్లో జరగబోయే నియోజక వర్గ పార్టీ 11వ మహా సభలను జయప్రదం చేయాలని సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు పంపన్న గౌడ్, జి.రంగన్న కోరారు. ఆదివారం స్థానిక సీపీఐ కార్యాలయం, లెనిన్ భవనందు మహాసభ కరపత్రాలను విడుదల చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలో, కేంద్రంలో ఉన్న ఎన్డీఏ సర్కార్ ప్రజా వ్యతిరేక విధాన అవలంబిస్తూ ఎన్నికల ముందు ఇచ్చిన వాగ్దానాలను విస్మరించిందని, అందులో భాగంగానే విదేశాల్లో ఉన్న నల్లధనాన్ని వెలికి తీయడంలో నరేంద్ర మోడీ పూర్తిగా చెందారన్నారు. రాష్ట్రంలో అధికారంలో ఉన్న కూటమి ఎన్నికల ముందు ఇచ్చిన సూపర్ సిక్స్ పథకాలను పూర్తిస్థాయిలో అమలు చేయకుండా ప్రజలను మభ్యపెడుతున్నారని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఐ సీనియర్ నాయకులు బజారి, కేసీ జబ్బార్, మద్దిలేటి నాయుడు సోమేశ్వర్ రెడ్డి, నందవరం మండల కార్యదర్శి గిడ్డయ్య, మహిళా సమాఖ్య పట్టణ, అధ్యక్ష, కార్యదర్శులు వాణి, ఈరమ్మ, సీపీఐ పట్టణ సహాయ కార్య దర్శి సమీయుల్లా, సిపిఐ మండల సహాయ కార్యదర్శి రాజీవ్‌లు పాల్గొన్నారు.

పేదల పక్షపాతి సీపీఐ

విశాలాంధ్ర - నందవరం: మండల పరిధిలోని గురజాల గ్రామంలో సీపీఐ గ్రామ శాఖ మహాసభ సయ్యద్ బాష అధ్యక్షతన నిర్వహించారు. ఈ సభకు ముఖ్య అతిథులుగా సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు పంపన్న గౌడ్, మండల కార్యదర్శి గిడ్డయ్యలు హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సీపీఐ పేదల పక్షాన నిరంతరం పోరాటం చేస్తుందని, గతంలో గురజాల గ్రామంలో పెత్తందారే వ్యవస్థకు వ్యతిరేకంగా పోరాటాలు చేసిందని, రోడ్లు, డ్రైనేజీలు, విద్యుత్ సమస్యల మీద ప్రజల పక్షాన పోరాటాలు చేసిందని, మైనార్టీ స్మశానం కోసం పోరాటం చేసిందని తెలిపారు. భవిష్యత్తులో కేంద్రంలోనూ రాష్ట్రంలోనూ కూటమి ప్రభుత్వాలు అనుస రిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా పోరాటాలు సాగిస్తుం దన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ కార్యదర్శిగా సయ్యద్ భాషతో పాటు పది మంది సభ్యులను నూతన కమిటీగా ఎన్నుకున్నారు.

మండల సభలు జయప్రదం చేయండి : సీపీఐ

విశాలాంధ్ర - వెల్దుర్తి: మండల సభలు జయప్రదం చేయాలని సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు నభీరసూల్, ఏఐవైఎఫ్ మాజీ జాతీయ కార్యదర్శి కటారికొండ సర్పంచ్ లెనిన్ బాబు కోరారు. ఆదివారం స్థానిక సీపీఐ కార్యాలయంలో మండల సమావేశ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు నబి రసూల్, ఏఐవైఎఫ్ మాజీ జాతీయ కార్యదర్శి కటారికొండ సర్పంచ్ లెనిన్ బాబు హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ క్రిష్ణగిరి, వెల్దుర్తి, మండలాల మహాసభను జూలై 3న జయప్రదం చేయాలని కోరారు. జిల్లా సమగ్ర అభివృద్ధి కోసం నిధులు కేటాయిం చాలని, ప్రాజెక్టులకు పూర్తి చేయాలని కూటమి ప్రభుత్వం అధికా రం, లేక వచ్చిన తర్వాత సూపర్ సిక్స్ పథకాలను గాలిలో వదిలేసిందని, తక్షణమే ప్రభుత్వం ఇచ్చిన హామీలు నిలబెట్టుకోవా లన్నారు. మండలాల్లో డ్రైనేజీ, కాలువలు, తాగునీటి, ఇంటి స్థలాలపై, సీసీ రోడ్ల సమస్యలపై మండలంలో ఎదుర్కొంటున్న ప్రజా సమస్యలపై నిరంతరం పోరాటాలకు సిద్ధం కావాలని సీపీఐ బృందం పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సహాయ కార్యదర్శి బొంతిరాళ్ల సర్పంచ్ రవి మోహన్, సీపీఐ మండల కార్యదర్శి టి.కృష్ణ, క్రిష్ణగిరి మండల కార్యదర్శి ఖలీల్ బాష, ఆటో యూనిట్ జిల్లా నాయకులు ఏసన్న, ఏఐటీయూసీ మండల అధ్యక్షుడు మాధవ్ స్వామి, పట్టణ కార్యదర్శులు గిరిబాబు, చిన్నమాదులు తదితరులు పాల్గొన్నారు.

వేదవతి ప్రాజెక్టును 8 టీఎంసీల సామర్థ్యంతో నిర్మించాలి : పి.రామచంద్రయ్య

విశాలాంధ్ర - ఆస్పరి : దేశంలో అసమానతలను తొలగించి సమ సమాజమే స్థాపంగా పేదల కోసం పుట్టిన పార్టీ సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు పి.రామచంద్రయ్య అన్నారు. ఆదివారం మండల పరిధిలోని బిల్లేకల్లు గ్రామంలో సీపీఐ శాఖ మహాసభను ఘనంగా నిర్వహించారు. స్థానిక కూరగాయల మార్కెట్ నుండి ప్రధాన రహదారి మీదుగా సీపీఐ జెండా కట్ట వద్ద వరకు నినాదాలు చేస్తూ ర్యాలీ ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా పార్టీ సీనియర్ నాయకులు భీమన్న పార్టీ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ మహాసభకు ముఖ్య అతిథులుగా సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు పి.రామచంద్రయ్య, సీపీఐ జిల్లా కార్యదర్శి బి.గిడ్డయ్యలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రధాని మోదీ 11 ఏళ్ల కాలంలో ప్రజలకు ఇచ్చిన ఏ ఒక్క హామీని నేరవేర్చలేదని, మతతత్వ విధానాలను, హిందుత్వ భావజాలంపై రాజకీయాలు చేశారని ఆరోపించారు. మతోన్మాదాన్ని పెంచడంతోపాటు పారిశ్రామిక వేత్తలకు కొమ్ముకాస్తూ పేద ప్రజల సంక్షేమాన్ని విస్మరించిన బిజెపిని తరిమి కొడితే భారతదేశం అభివృద్ధి చెందుతుందన్నారు. రైతులకు శాపంగా మారిన వ్యవసాయ నల్ల చట్టాలను రద్దు చేయాలని, రైతులు పండిస్తున్న పంటలకు స్థిరీకరణ మద్దతు ధర ప్రకటించాలని, ఎమ్మెస్ స్వామినాథన్ కమిటీ సిఫారసులను తక్షణమే అమలు చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో ఎన్నికల హామీలను కూటమి ప్రభుత్వం తక్షణమే అమలు చేయాలని డిమాండ్ చేశారు. కర్నూలు జిల్లా సమగ్ర అభివృద్ధికి వంద కోట్ల రూపాయల నిధులు కేటాయించి ముఖ్యమంత్రి ఎన్నికల హామీని నిలబెట్టుకోవాలన్నారు. కర్నూలు జిల్లా పశ్చిమ ప్రాంతం ఆలూరు నిత్యం కరువు కాటకాలకు నిలియంగా మారిందని ఈ ప్రాంతం అభివృద్ధి, సస్యశ్యామలానికై హగరిపై వేదవతి ప్రాజెక్టును ఎనిమిది టీఎంసీల సామర్థ్యంతో నిర్మించాలన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై ప్రజలను చైతన్యవంతం చేయాలని, ప్రభుత్వాలు ఇచ్చిన హామీల పైన ప్రజల పక్షాన నిలబడి పోరాటాలకు సిద్ధం కావాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. అనంతరం గ్రామ శాఖ నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. శాఖ కార్యదర్శిగా బి.జయరాముడు, సహాయ కార్యదర్శిగా నాగేష్, హేమంత్, రంగస్వామి లను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి విరుపాక్షి, ఏపీ రైతు సంఘం జిల్లా అధ్యక్షులు నాగేంద్రయ్య, సీపీఐ జిల్లా సమితి సభ్యులు తిమ్మయ్య, కారన్న, వెంకట్, రాముడు రైతు సంఘం మండల అధ్యక్షులు బడేసాబ్, సీపీఐ నాయకులు రంగప్ప, నాగేష్, వీరేషు, హనుమంతు, రామాంజనేయులు, పులికొండ, ఏఐవైఎఫ్ మండల్ నాయకులు సురేష్, రాజశేఖర్, వంశీ, నాగరాజు, యువరాజు తదితరులు పాల్గొన్నారు.